డా॥ వేణుగోపాల్

ఓంశ్రీసాయిరాం

ఈసూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి మరొక ప్రధానమైన వ్యక్తి. ఆ వ్యక్తియే లేకుండిన నిరుపయోగమే. అతని భక్తి శ్రద్ధలు పూర్ణత్యాగముతో కూడినవి. ఒక దినమునకు పది ఆపరేషన్లు అవలీలగా చేసేవాడు. ఢిల్లీలో పెద్ద సంస్థలో పనిచేస్తున్నాడు. కాని, స్వామికోసం ఎంతో త్యాగముచేసి మన ఆసుపత్రిలో ఆపరేషన్లు చేస్తూవచ్చాడు. అతనికి ఆపరేషన్లు చేయటమంటే నీరు త్రాగినట్లు. అంతటి శక్తిమంతుడు, అంతటి భయభక్తులతో, శ్రద్ధాభక్తులతో చేసినవాడు డా॥ వేణుగోపాల్. అతనే నిన్నటి దినము చాలా కష్టతరమైన రంధ్రములు పడిన గుండెను ఆపరేషన్‌చేసి సరిచేశాడు. నిన్నటి దినము ఆపరేషన్లు నులుగురు పల్లెవారే. ఒకరు ఐదు సంవత్సరముల బిడ్డ. ఆ బిడ్డకు గుండెజబ్బు. మరొకడు స్కూలులో చదివే విద్యార్థి. ఇద్దరు ఆడవారు. కూలిమనుషలు పాపం. వారిని ఎంతో ఆప్యాయంగా చూచుకుంటూ, బంధువులు ఎవ్వరూ లేరని,తానే వారిని ప్రేమగా చూచుకుంటూ అన్నివిధాలా ఆపరేషన్లు ఫలవంతముగావించాడు. రేపటినుండి దినము పది పది ఆపరేషన్లు జరుగుతూ ఉంటాయి. ప్రపంచమంతా మున్ముందు ప్రశాంతినిలయములో చేరవలసివస్తుంది. మానసికరోగానికి, దేహరోగానికి అన్నింటికీ ప్రశాంతినిలయమే ప్రధానమందిరము. అతనికికూడా అనేకవిధములుగా ఇంకా శక్తిసామర్థ్యములుఅభివృద్ధిగావించి తాను అనేకమంది ప్రజలకు సేవచేయాలని ఆశిస్తూ నాయొక్క ప్రేమపుష్పము (వెండిగిన్నె) ఈవిధముగా అందిస్తున్నాను.

సత్యసాయి విద్యాగిరి,

23.11.1991